ప్రజలతోనే.. అనునిత్యం

వైఎస్సార్‌సీపీ నాయకులు ఐదేళ్లలో ప్రజలకు మరింత చేరువయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా లోతట్టు గ్రామాల్లో నాయకులు విస్తృతంగా పర్యటించారు. ప్రతీ గిరిజన పల్లెలో ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు తెలుసుకుని నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. ఇదే లక్ష్యంతో టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తదితర కార్యక్రమాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. టీడీపీ నాయకుల మధ్య వర్గ విభేదాలు, పార్టీ నేతలు మూడు గ్రూపులుగా విడిపోయి తూతూ మంత్రంగా నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించకుండా, పార్టీలోని నేతలు ఆధిపత్యం కోసం వర్గపోరుతోనే సరిపెట్టారు.

- ఐదేళ్లలో నిత్యం ప్రజలతోనే వైఎస్సార్‌సీపీ నేతలు
- గ్రామాల్లో ప్రధాన సమస్యల గుర్తింపు
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో శివారు గ్రామల్లోనూ అభివృద్ధి పనులు
- ప్రజలకు దూరమైన టీడీపీ నేతలు
- మొక్కుబడిగా పార్టీ కార్యక్రమాలు
- ప్రజా సమస్యల కన్నా వర్గపోరుకు ప్రాధాన్యం


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి


అమీనాబాద్‌లో రైతు భరోసా కేంద్రం

900 గ్రామాల సందర్శన

వైఎస్సార్‌సీపీ నేతల విషయానికొస్తే స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 900 గ్రామాల్లో పర్యటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సుమారు 73,760 గడపలు సందర్శించి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఒకొక్క గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం కేటాయించిన రూ.40 లక్షల నిధులతో గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.28కోట్లతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు 85 శాతానికి మించి పూర్తికాగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రతిపక్ష టీడీపీ విషయానికొస్తే బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయింది. టీడీపీ చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు సరికదా.. బల ప్రదర్శనకు పరిమితమయ్యాయన్న విమర్శలు ఉన్నాయి.


రంపచోడవరంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్


రంపచోడవరంలో డయాలసిస్ సెంటర్


కోవిడ్ సమయంలో గ్రామస్తులకు సరకులు ఇస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు(ఫైల్)


వరద పీడిత ప్రాంతాలకు బోటులో వెళ్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు(ఫైల్)

నియోజకవర్గం: రంపచోడవరం

మండలాలు: రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం, మారేడుమిల్లి, వై రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఎటపాక

పంచాయతీలు	:	186
గ్రామాలు	:	971
సచివాలయాలు	:	140
జనాభా	:	2,77,317
పురుషుల	:	1,31,901
మహిళలు	:	1,45,400
ఇతరులు	:	16

వైఎస్సార్‌సీపీ చేపట్టిన కార్యక్రమాలు :

గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం

సందర్శించిన గ్రామాలు	:	900
మమేకమైన గడపలు	:	73,760
సచివాలయాల పరిధిలో కేటాయించిన నిధులు	:	రూ.28కోట్లు

టీడీపీ చేపట్టిన కార్యక్రమం:

బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ

తెలుసుకున్న సమస్యలు: వర్గపోరు కారణంగా ప్రజలకు దూరం

ఫలితం: మొక్కుబడి

ప్రస్తుత పరిస్థితి: ప్రజా సమస్యలపై పోరాడాల్సిన టీడీపీ నేతలు గ్రూపులుగా విడిపోయి ఆధిపత్య పోరాటానికి తెరలేపారు.

రంపచోడవరం: నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల కల్పన వెనుక వైఎస్సార్‌సీపీ నేతల కృషి ఎంతో ఉంది. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి ప్రజలకు మరింత చేరువయ్యారు.

వర్గపోరుపై ప్రాధాన్యం : టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ నియోజకవర్గంలో మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక నేతలు కలిసికట్టుగా నిర్వహించిన సందర్భాలు లేవు. ప్రజా సమస్యలు తెలుసుకునే కన్నా గ్రూపు రాజకీయాలు, ఆధిపత్య పోరుకు ప్రాధాన్యమిచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్‌ల అనుచరులు గ్రూపులుగా విడిపోయి నిర్వహించడంతో వీరికి సమస్యలు తెలిపేందుకు ప్రజలు ఆసక్తి చూపలేదు.


మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు


చింతూరులో విద్యుత్ సబ్‌స్టేషన్

పరిష్కరించిన ప్రధాన సమస్యలు

పందిరిమామిడి నుంచి చవిటిదిబ్బలు రోడ్డు అటవీ అభ్యంతరాలతో కొన్ని కిలోమీటర్లు నిలిచిపోయింది. ఈ రోడ్డు రంపచోడవరం, వై.రామవరం, మారేడుమిల్లి మండలాలకు చెందిన సుమారు 100 గ్రామాల గిరిజనులకు ఉపయోగం. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌లు సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సమస్య పరిష్కారమైంది. నేడు వందలాది గ్రామాల ప్రజలకు మార్గం సుగమమైంది.

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా బి.వెలమలకోట- ఊట్ల గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం కోసం గిరిజనుల వినతితో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణ పనులు జరుగుతున్నాయి.
- ప్రతి మండలంలో అవసరమైన చోట సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు,
- దశాబ్దకాలం ఆకూరు గ్రామ గిరిజనులు రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైయ్యాయి.
- మారేడుమిల్లి నుంచి గుర్తేడు రోడ్డు నిర్మాణం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే పనులు జరిగాయి. ఈ రోడ్డు నిర్మాణం వలన సుమారు 200 గ్రామాలకు గిరిజనులకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడింది.
- 780 గ్రామాల్లో రూ. 35.41కోట్ల వ్యయంతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశారు.
- రూ. 6కోట్ల వ్యయంతో రంపచోడవరంలో మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- చింతూరులో రూ.14కోట్ల వ్యయంతో 220/33 సబ్ స్టేషన్ నిర్మించారు.
- రూ. 5.16 కోట్లతో పీహెచ్‌సీలకు మరమ్మతు పనులు
- రూ. 21 కోట్లతో నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరిగాయి. అధునా తన సదుపాయాలతో పాఠశాలలు దర్శమిస్తున్నాయి. డిజిటల్ తరగతులు అందుబాటులో వచ్చాయి.
- మారేడుమిల్లి మండలంలో ఆకుమామిడి బ్రిడ్జి పనులు పూర్తి చేశారు.
- ఏజెన్సీలో 40వేల ఎకరాల పోడు భూములపై గిరిజనులకు హక్కు పట్టాలు అందజేశారు.

కరోనా సంక్షోభం, వరద సమయాల్లో ముఖం చాటేసిన ప్రతిపక్షాలు

కరోనా విలయ తాండవం చేసిన సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పత్తా లేకుండా పోయారు. అంతకుముందు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వంతల రాజేశ్వరి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్‌ల అనుయాయులు సైతం సంక్షోభ సమయంలో ప్రజలకు ముఖం చాటేశారు. జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్లు ప్రాణాలకు తెగించి కరోనాలో ప్రజలకు విశేష సేవలందించారు. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు పార్టీ శ్రేణులంతా ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజా సేవలందించేందుకు గ్రామాల్లో తిరిగి కరోనా బాధితులకు ఆపన్న హస్తం అందించారు. రంపచోడవరం నియోజకవర్గంలోని విలీన ప్రాంతాలైన వీర్ పురం, చింతూరు, ఎటపాక, కూనవరం మండలాల్లో రెండుసార్లు సంభవించిన వరద సమయాల్లో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటించి, ప్రజా సేవలందించారు. ప్రమాదకర పరిస్థితుల్లో బోటుల్లో పర్యటించి, బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. కరోనా విలయ తాండవం చేస్తున్న సమయంలో, వరద బీభత్సం సమయాల్లో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పత్తాలేకుండా పోయారని, కనీసం ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో తమ పార్టీకి ఓటేయాలంటూ గ్రామాల్లో తిరగడం పట్ల ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని జగనన్న సర్కారు నెరవేర్చిందని, మళ్లీ ఈ దఫా కూడా జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ గిరిజనులు ముక్తకంఠంతో చెబుతున్నారు.


రంపచోడవరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు


పోడు పట్టాలిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

నేడు బైక్ ర్యాలీ

కొయ్యూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు పాల్గొంటారని, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

టెన్త్ ర్యాంకర్లకు ప్రోత్సాహకాలు

గంగవరం: మండలస్థాయిలో ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సిటిజన్ స్వచ్ఛంద సంస్థ ప్రోత్సాహకాలు అందజేసింది. మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ చినబాబు ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఆయా విద్యార్థులను నగదు పారితోషకాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదవుపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులు సంస్థ డైరెక్టర్ చినబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. సూరంపాలెం సర్పంచ్ శివదొర, జిల్లా ఎమ్మార్పీఎస్ మీడియా కో-ఆర్డినేటర్ చిట్టిబాబు, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సిటీ ఆర్ఎంపీ కన్వీనర్ తోట మూర్తి, ఎమ్మార్పీస్ నాయకులు రాజు, సురేష్, గడ్డం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

పెదబయలు: మండలంలోని లక్ష్మీపేట పంచాయతీలో ఎస్ఐ పి.మనోజ్‌కుమార్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగంచాలని, రానున్న ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం


అమ్మవారి సారె ఊరేగింపులో భక్తులు, చిత్రంలో మాజీ మంత్రి బాలరాజు


అమ్మవారిని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, నేతలు

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయం వీధి, మెట్టబంగ్లా, మైలుకూలి వీధి నుంచి ముత్యాలమ్మ తల్లికి సారేను సమర్పించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారిని పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపీపీ అనుషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య దర్శించుకున్నారు. మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రాధ దంపతులు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ఘనంగా మే డే వేడుకలు


ముంచంగిపుట్టులో నినాదాలు చేస్తున్న నేతలు


సీలేరులోని మేడే వేడుకలో నాయకులు


రాజవొమ్మంగిలో జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు

జి.మాడుగుల/ముంచంగిపుట్టు/హుకుంపేట/సీలేరు/ వై.రామవరం/అడ్డతీగల: జిల్లా వ్యాప్తంగా బుధవారం కార్మిక దినోత్సవాన్ని (మేడే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ర్యాలీలు నిర్వహించా రు. ఏఐటీయూసీ, సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలు నాయకులు మాట్లాడు తూ హక్కు ల సాధనకు కార్మికులకు పోరాటాలే శరణ్యమన్నారు. ఎనిమి ది గంటల పని దినం కోసం ఎందరో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన దానికి గుర్తింపు గానే మే డే అన్నారు. ప్రపంచ దేశాల్లో కార్మికుడి పాత్ర కీలకమన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుడి కష్టం, శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో కార్మికుడి పాత్ర కీలకమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచినా ఎనిమిది గంటల పనిదినం అనేది దేశంలో అమలు కావడం లేదన్నారు. కార్మికులకు పనిలో ప్రమాదాలు జరిగినా వైద్యం లభించడం లేదన్నారు. ఈఎస్ఐ, గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వివిధ కార్మిక సంఘాల నేతలు పండుబాబు, శాంతిరాజు, బుల్లెమ్మ, రాజుబాబు, వీరబాబు, శంకరరావు, కొండలరావు, హైమావతి, రామకృష్ణ, ఆంజనేయులు, రామరాజు, అచ్చారావు, శారదాదేవి, కృష్ణారావు, కళ్యాణి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

జి.మాడుగుల: మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, జీసీసీ రిటైర్డ్ డీఎం, వైఎస్సార్‌సీపీ నాయకురాలు కురసా పార్వతమ్మ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గిరిజనులు పక్షపాతి, సంక్షేమ సారధి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు మత్స్య కొండంనాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూరుబాబు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి, పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడి సన్యాసిదొర, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, సర్పంచ్‌లు కిముదు రాంబాబు, సీదరి కొండబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, చిట్టిబాబు, నాయకులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్ /హుకుంపేట/ముంచంగిపుట్టు: అరకులోయ, హుకుంపేట, ముంచంగిపుట్టు మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగనన్న పాలనలోనే మన్య ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. అరకులోయలో

మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, హుకుంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పి.సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో సర్పంచ్ బంగారమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండంలోని పలు గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైస్ ఎంపీపీలు కుంజం గంగాదేవి, రామతులసి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ సిద్దార్థ, సర్పంచ్‌లు లక్ష్మి, మరిడమ్మ, కామరాజు, వెంకటేశ్వర్లు దొర, రామలక్ష్మి, లీలావతి, పార్వతి, రమణమ్మ, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శులు ఏడుకొండలు పాల్గొన్నారు.


సింగర్బలో ప్రచారం చేస్తున్న జీసీసీ రిటైర్డ్ డీఎం, వైఎస్సార్‌సీపీ నాయకురాలు పార్వతమ్మ, నాయకులు


బాబుశాలలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



జి.మాడుగులలో ప్రచారంలో పాల్గొన్న యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్


కోరాపల్లిలో ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి


కొట్నాపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు


లొద్దిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


యువతకు అవగాహన కల్పిస్తున్న పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్


అరకులోయలో స్థానికులతో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

జి.మాడుగుల/ముంచంగిపుట్టు/జి.మాడుగుల: జి.మాడుగుల, ముంచంగిపుట్టు మండలాల్లో బీజేపీ, టీడీపీ, జనసేన, సీపీఎం నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు చిట్టిబాబు, కొండలరావు, అప్పలనర్సయ్య, ధర్మన్నపడాల్, త్రినాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కంబాలుబయలులో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

గండి పూడ్చివేత

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేటలోని వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రధాన షట్టర్ దెబ్బతినడంతో సాగునీరు వృథాగా పోతోంది. రెండు రోజుల క్రితం పంట కాలువకు గండి పడింది. స్థానిక ఉపాధి కూలీలు గండి పూడ్చి నీరు వృథా పోకుండా అడ్డుకున్నారు. అధికారులు స్పందించి పంట కాలువకు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.